www.pengundailynews.com

# పెన్ గన్

తెలుగు దిన పత్రిక

Published from : Hyderabad | హైదరాబాద్ | సంపుటి :10 | సంచిక :164 | మంగళవారం 14 జనవరి 2025 | పేజీలు :04 | వెల : 5.00






పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు సంక్రాంతి శుభాకాంక్షలు.

## సెలవు

**సంక్రాంతి సందర్భంగా మంగళవారం (14.01.2025) మా కార్యాలయానికి సెలవు. కావున బుధవారం(15.01.2025) సంచిక వెలువడదు. పునర్దర్శనం గురువారం.**

వారం వర్జ్యం:

మకర సంక్రాంతి

మంగళవారం, సూర్యోదయం: 6.49, సూర్యాస్తమయం: 6.01, శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, హేమంత ఋతువు, పుష్యమాసం, కృష్ణపక్షం, పాడ్యమి: రా.3.18, మకర సంక్రాంతి, ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభం: ప.గం. 2.47 నుంచి, పునర్వసు: ఉ.10.40, వర్జ్యం: సా.6.43ల 8.20కు, రాహుకాలం: ప.3.00ల 4.30కు, యమగండ కాలం: ఉ.9.00ల 10.30కు, దుర్ముహూర్తం: ఉ.9.03ల 9.48కు, పునః రా.11.08ల 11.59కు.



ఇంతకాలం అందుకే ఒప్పుకోలేదు

సైన్మాలో..

## కోడిగుడ్ల ధరలు

హోల్ సేల్ / రిటైల్ 5.50

హైదరాబాద్ 490–00

వరంగల్ 492–00

డజను గుడ్లు రూ.72–00

## బులియన్ ధరలు



హైదరాబాద్

(24క్యారెట్లు) 80,070,430

(22క్యారెట్లు) 73,400,400

**వెండి** (కేజీ)

హైదరాబాద్ 1,02,000

## కొంటె కోణం



# ఈ నెల 26 నుంచేకొత్త

# కొత్త రేషన్ కార్డులు



### మార్గదర్శకాలు జారీ చేసిన తెలంగాణ సర్కారు

**మంత్రివర్గ ఉప సంఘం సిఫారసులకు అనుగుణంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ**

**కార్డులో సభ్యుల మార్పులు, చేర్పులకు అవకాశం**

హైదరాబాద్, జనవరి 14 ( పెన్ గన్ న్యూస్ ) : తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల మంజూరుకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నెల 26 నుంచి పౌరసరఫరాల శాఖ- ఆహార భద్రత (రేషన్) కార్డులు జారీ కాను న్నాయి. దీంతో దీర్ఘకాలంగా అపరిష్కృతం గా ఉన్న వినతుల పరిష్కారం దిశగా సర్కారు ముందడుగు వేసినట్లయింది. మంత్రివర్గ ఉపమంత్రివర్గ ఉపసంఘం సిఫారసులకు అనుగుణంగా లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ కార్డుల్లో సభ్యుల మార్పులు, చేర్పులకూ అవకాశం సంఘం సిఫారసులకు అనుగుణంగా లబ్ధిదా రుల ఎంపిక ప్రక్రియ జరగనుంది. దరఖాస్తు. లను నిశితంగా పరిశీలించిన తర్వాత కుల గణన సర్వే ఆధారంగా రేషన్ కార్డులు లేని కు టుంబాల జాబితాను జిల్లా కలెక్టర్, జీహెచ్ఎం సీ కమిషనర్కు క్షేత్రస్థాయి పరిశీలన నిమిత్తం పంపిస్తారు. మండల స్థాయిలో ఎంపీడీవో, యూఎల్బీలో మున్సిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యులుగా వ్యవహరిస్తారు. ముసాయిదా జాబితాను గ్రామసభ, వార్డులో ప్రదర్శించి, చదివి వినిపించి చర్చించిన తర్వాత ఆమోదం లభించనుంది. ఆహార భద్రత కార్డుల్లో సభ్యుల చేర్పులు, మార్పులు జరగనున్నాయి. అర్హత కలిగిన కుటుంబాలకు ఈ నెల 26 నుంచి పౌరసరఫరాల శాఖ కొత్త ఆహార భద్రత కార్డులు జారీ చేయనుంది.






# పెట్టుబడులకు కేరాఫ్ తెలంగాణ

### ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలకు రాష్ట్రంలో అనుకూలమైన వాతావరణం: సీఎం రేవంత్

**ఫ్యూచర్సిటీ ప్రత్యేకతలను ప్రపంచవేదికపై పరిచయం చేసేందుకు సిద్ధంగా ఉండాలి పరిశ్రమల శాఖపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం**

- తరువాయి 2 లో..

### వీధుల్లో భోగి మంటలు.. ఊరూవాడా

# సంక్రాంతి సందడి



హైదరాబాద్, జనవరి 14 ( పెన్ గన్ న్యూస్ ) : రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు భోగి పండ గను ఘనంగా జరుపుకున్నారు. తెల్లవా రు జామున 4 గంటల నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి భోగి మంటలు వెలిగించారు. పిల్లలు, పెద్దలు భోగి మంటల చుట్టూ చేరి ఆట పాటలతో ఆనందంలో మునిగి తేలారు. అనంత రం ఆలయాలకు వెళ్లి తమ ఇష్ట దైవా లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండుగ వేళ సంప్రదాయ దుస్తులను యువతులు ధరించ గా, చిన్నారులు కొత్త బట్టలతో మురిసి పోయారు. చిన్నలు, పెద్దలు పతంగులతో పూర్తిగా సందడి చేశారు. మహిళలు తమ ఇళ్ల ముందు అందమైన రంగవల్లులను తీర్చిదిద్దారు. ముఖ్యంగా హైదరాబాద్ లోని కూకట్పల్లి, కె.పి.హెచ్బి, అమీర్పేట్, దిల్ సుఖ్ నగర్ వనస్థలి పురం తదితర ప్రాంతాల్లో భోగి పండుగ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. హరిదాసుల కీర్తనుల గంగిరెద్దుల విన్యాసాలతో పండగ పూర్తిగా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆనందోత్సవా మధ్య జరుపుకు న్నారు. సాయంత్ర వేళా చిన్నారులకు తమ తల్లిదండ్రులు బోగి పండ్లు

-తరువాయి 2 లో..



## పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్‌పై తీవ్రంగా స్పందించిన హరీశ్ రావు




హైదరాబాద్, జనవరి 14 ( పెన్ గన్ న్యూస్ ) : హుజూరాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్‌పై ఆ పార్టీ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. ఎక్స్ వేదికగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కౌశిక్ రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేశారని, దీనిని ఖండిస్తున్నామని పేర్కొన్నారు. మీది ఏ పార్టీ అని, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేను ప్రశ్నించినందుకే కౌశిక్ రెడ్డిపై కేసులు పెడతారా? అని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో పదేళ్లు ప్రశాంతంగా ఉన్న తెలంగాణ, 13 నెలల కాంగ్రెస్ పాలనలో కక్షపూరిత రాజకీయాలకు నిలయంగా మారడం శోచనీయమన్నారు. ప్రశ్నిస్తున్న ప్రజాప్రతినిధులపై అక్రమ కేసులు బనాయించడం, నిలదీస్తే పార్టీ కార్యాలయాలపై దాడులు చేయడం నిత్యకృత్యం కావడం సిగ్గుచేటు అని రాసుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీలు, హామీల అమలు, పరిపాలనను గాలికి వదిలేసి ప్రతిపక్షాలను వేధించడమే లక్ష్యంగా పెట్టుకున్నాడని ఆరోపించారు. ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే దాడులు, అడిగితే అరెస్ట్‌లు... ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా? అని నిలదీశారు. ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి... ఇప్పుడు, ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఆరోపించారు. తద్వారా ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్నారని దుయ్యబట్టారు. మీ అణచివేతలకు, మీ నిర్బంధాలకు, మీ దాడులకు బీఆర్ఎస్ పార్టీ అదరదు... బెదరదన్నారు. ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని అడుగడుగునా నిలదీస్తూనే ఉంటామని, ప్రజల తరఫున పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. అక్రమంగా అరెస్ట్ చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## వీధుల్లో భోగి మంటలు.. ఊరూవాడా
# సంక్రాంతి సందడి

**మొదటిపేజీ తరువాయి** నాణేలు, పూలు కలిపి చిన్నారుల తలలపై నుంచి పోయడంతో వారి మురిసి పోయ్యారు.

ఆకట్టుకున్న రంగవల్లులు, సాంస్కృతిక కార్యక్రమాలు

సంక్రాంతి పండుగ మొదటి రోజు భోగి వేడులలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆకట్టుకున్నాయి. హైదరాబాద్ లోని కాలనీలు, బస్తీలు, అపార్ట్మెంట్లు, గెటెడ్ కమ్యూనిటీ అసోసియేషన్లను ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఇందులో భాగంగా చిన్నారులు క్విజ్ పోటీలు, పతంగుల పోటీలు, క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను అందజేశారు. అదేవిధంగా ఎక్కడికక్కడ మహిళలు ముగ్గుల పోటీలను నిర్వహించారు. దీంతో పలు నగరంలోని పలు వీధులు, మైదానాలు, దేవాలయాల ప్రాంగ ణాలు రంగు వల్లులతో మంత్ర ముగ్ధులను చేశాయి. ఈ రంగ వల్లులను న్యాయ నిర్ణేతలు పరిశీలించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధాన చేశారు. మరోవైపు మాదాపూర్ పాటు ఉప్పల్ శిల్పరామంలో సంక్రాంతి పర్వ దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ఇలాంటి చిల్లర చేష్టలతో బీఆర్ఎస్ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరు



హైదరాబాద్, జనవరి 14 ( పెన్ గన్ న్యూస్ ) : హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని కరీంనగర్ పోలీసులు అరెస్ట్ చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్ దుర్మార్గమని పేర్కొన్నారు. అక్రమ కేసులు బనాయించి, అన్యాయంగా అరెస్ట్ చేయడం రేవంత్ రెడ్డి సర్కారుకు అలవాటుగా మారిందని విమర్శించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేను వెనుకేసుకొచ్చి, కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని కేటీఆర్ పేర్కొన్నారు. పోరాటాలే ఊపిరిగా పుట్టిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మస్థైర్యాన్ని ఇలాంటి చిల్లర చేష్టలతో దెబ్బతీయలేరని స్పష్టం చేశారు. కౌశిక్ రెడ్డిని బేషరతుగా విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. నిన్న కరీంనగర్ జిల్లా కలెక్టర్ లో మంత్రుల సమీక్షలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ తో పాడి కౌశిక్ రెడ్డి తీవ్రస్థాయిలో ఘర్షణ పడడం తెలిసిందే. సంజయ్ ఫిర్యాదు నేపథ్యంలో కేసు నమోదు చేసుకున్న కరీంనగర్ పోలీసులు నేడు పాడి కౌశిక్ రెడ్డిని హైదరాబాదులో అదుపులోకి తీసుకున్నారు.

# పెట్టుబడులకు కేరాఫ్ తెలంగాణ



హైదరాబాద్, జనవరి 14 ( పెన్ గన్ న్యూస్ ) : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానం అందరినీ ఆకర్షిస్తుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తొలి ఏడాదిలోనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, అభివద్ధి పనులన్నీ తెలంగాణను బలమైన ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టాయని అన్నారు. ఫ్యూచర్ సిటీగా వెలుగొందుతున్న హైదరాబాద్ సిటీలో ఉన్న సానుకూలతలను ప్రపంచ వేదికపై పరిచయం చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. జనవరి 20 నుంచి ప్రపంచ ఆర్థిక సదస్సు వేదిక దావోస్ పర్యటన నేపథ్యంలో రాష్ట్రంలో పెట్టుబడుల సమీకరణ, వాటి పురోగతి తదితర అంశాలపై పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ఉన్నతాధికారులతో సమావేశంలో ముఖ్యమంత్రి గారు సమీక్షించారు. పెట్టుబడులకు గమ్య స్థానంగా ఇప్పటికే తెలంగాణ దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. దేశ విదేశాల్లో పేరొందిన కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో అనుకూలమైన వాతావరణముందని అభిప్రాయపడ్డారు. గత ఏడాది ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న ఏయే కంపెనీలు రాష్ట్రంలో కార్యకలాపాలను ప్రారంభించాయి.. అవి ఏయే దశలో ఉన్నాయని ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత ఏడాది దావోస్ లో జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో చేసుకున్న ఒప్పందాలతో రాష్ట్రానికి రూ.40232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 14 ప్రముఖ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడుల కు ముందుకు రాగా, దాదాపు 18 ప్రాజెక్టులకు ఒప్పందాలు కుదిరాయి. వీటిలో దాదాపు 17 ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయని అధికారులు సీఎం కి వివరించారు. పది ప్రాజెక్టులు వివిధ దశల్లో వేగం పుంజుకున్నాయని, ఏడు ప్రాజెక్టుల అమలు ప్రారంభ దశలో ఉందని తెలిపారు. కంపెనీల వారీగా పురోగతిని మంత్రి శ్రీధర్ బాబు తో చర్చించిన ముఖ్యమంత్రి గారు ప్రజా పాలన తొలి ఏడాదిలో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయని సంతృప్తి వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనవరి 16 నుంచి 19 వరకు సింగపూర్, 20 నుంచి 22 వరకు దావోస్ లో పర్యటించనున్నారు. సీఎం తో పాటు మంత్రి శ్రీధర్ బాబు , పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ఈ పర్యటనలో ఉంటారు. సింగపూర్ లో స్కిల్ యూనివర్సిటీతో ఒప్పందాలతో పాటు ఇతర పెట్టుబడులకు సంబంధించి సంప్రదింపులు జరుపుతారు. దావోస్ లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొంటారు. ఈ ఆరు రోజుల పర్యటనకు సంబంధించిన షెడ్యూలుతో పాటు, అక్కడ జరిగే సదస్సులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశాల ప్రణాళికను అధికారులు ముఖ్యమంత్రి కి వివరించారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్



హైదరాబాద్, జనవరి 14 ( పెన్ గన్ న్యూస్ ) : బీఆర్ఎస్ నేత, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని హైదరాబాద్‌లోని జుబ్లీహిల్స్‌లో కరీంనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లో ఆయన ఓ న్యూస్ ఛానల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని తిరిగి వస్తుండగా 35 మంది పోలీసులు వచ్చి అదుపులోకి తీసుకున్నారు. కౌశిక్ రెడ్డిని హైదరాబాద్ నుంచి కరీంనగర్‌కు తరలిస్తున్నారు.నిన్న సాయంత్రం కౌశిక్ రెడ్డిపై జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కరీంనగర్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. నిన్న కరీంనగర్ కలెక్టరేట్‌లో తన ప్రసంగాన్ని అడ్డుకొని దురుసుగా ప్రవర్తించారని సంజయ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.


## నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు ట్రావెల్స్‌కు తెలంగాణ రవాణా శాఖ షాక్



హైదరాబాద్, జనవరి 14 ( పెన్ గన్ న్యూస్ ) : ట్రావెల్స్ బస్సులపై తెలంగాణ రవాణా శాఖ కొరడా ఝుళిపించింది. నిబంధనలకు విరుద్ధంగా బస్సులు నడుపుతున్న పలు ట్రావెల్స్ సంస్థలపై 300కు పైగా కేసులు నమోదు చేసింది. సంక్రాంతి పండుగ సందర్భంగా వివిధ ప్రైవేటు రవాణా సంస్థలు నిబంధనలకు విరుద్ధంగా బస్సులను తిప్పుతున్నట్లు గుర్తించిన రవాణా శాఖ నాలుగు రోజులుగా తనిఖీలు చేపడుతోంది. హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, నిజామాబాద్, మహబూబ్ నగర్ తదితర ప్రాంతాల్లో 12 ప్రత్యేక బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేపట్టింది. హైదరాబాద్‌లోని ఎల్బీ నగర్, ఆరాంఘర్ వద్ద తనిఖీల సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా బస్సులు తిరుగుతున్నట్లు గుర్తించారు. ఈ మేరకు రవాణా శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు.తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని వెల్లడించారు. సంక్రాంతి పండుగ సమయంలో ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు ఇష్టానుసారంగా ఛార్జీలను వసూలు చేస్తున్నట్లు తమకు ఫిర్యాదులు అందాయన్నారు. ఈ క్రమంలో తనిఖీలు చేపట్టామని, ఇదే సమయంలో నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న వాహనాలపై దృష్టి సారించామన్నారు.

## రాబోయేది బీసీ రాజ్యమే

- ప్రమోషన్లలో రిజర్వేషన్లు లేకపోవడం వల్ల బీసీ ఉద్యోగులు నష్టపోతున్నారని వ్యాఖ్య
- రాజ్యాంగాన్ని సవరించి బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్
- దేశంలో బీసీ ఉద్యమం బలంగా ఉందన్న ఆర్. కృష్ణయ్య



హైదరాబాద్, జనవరి 14 ( పెన్ గన్ న్యూస్ ) : రాబోయేది బీసీ రాజ్యమేనని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య అన్నారు. బీసీ లెక్చరర్లు, బీసీ మేధావులు బలమైన ఉద్యమాన్ని చేపట్టాలన్నారు. ఈరోజు కాచిగూడలో తెలంగాణ బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ నూతన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రమోషన్లలో రిజర్వేషన్లు లేకపోవడం వల్ల బీసీ ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రాజ్యాంగాన్ని సవరించి బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. దేశంలో బీసీ ఉద్యమం బలంగా ఉందన్నారు. ప్రస్తుతం గల్లీ నుంచి ఢిల్లీ వరకు బీసీ నినాదం నడుస్తోందని తెలిపారు. బీసీ ఉద్యమాన్ని రాజకీయ నాయకులు నడిపించవద్దని... బీసీ మేధావులే దీనిని ముందుకు నడిపించాలన్నారు. బీసీ మేధావులు మరింత బలమైన ఉద్యమంగా మార్చాలన్నారు.

## రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలన్న సీతక్క



హైదరాబాద్, జనవరి 14 ( పెన్ గన్ న్యూస్ ) : ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా మనం తప్పు చేస్తూ ఇతరుల ప్రాణాలను ప్రమాదంలో పడేయవద్దని తెలంగాణ మంత్రి సీతక్క సూచించారు. ఈరోజు ఆమె ఆసిఫాబాద్ లో జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలంటే అందరూ రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటించాలన్నారు. బైక్‌పై వెళ్లేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. పార్టీలకు వేలాది రూపాయలు ఖర్చు చేసే మనం హెల్మెట్ కోసం వెయ్యి రూపాయలు ఖర్చు చేయకపోవడం బాధాకరమన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చన్నారు. కాగా, మంత్రి సీతక్క ఆ తర్వాత ఆసిఫాబాద్ జిల్లాలోని జంకాపూర్‌లో మోడల్ అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. అంగన్వాడీ చిన్నారులకు రంగురంగుల యూనిఫాంలు పంపిణీ చేసి, బాలామృతం తినిపించారు.

# ఎన్నికల్లో డమ్మీ హామీలు ఇచ్చినట్టు ముఖ్యమంత్రి రుణమాఫీ డమ్మీ చెక్కులు ఇస్తున్నారా

## కాంగ్రెస్ ప్రభుత్వం పై మండి పడ్డ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు



సంగారెడ్డి జిల్లా ప్రతినిది,జనవరి 14 ( పెన్ గన్ న్యూస్ ) : ఎన్నికల్లో డమ్మీ హామీలు ఇచ్చినట్టు ముఖ్యమంత్రి రుణమాఫీ డమ్మీ చెక్కులు ఇస్తున్నారా రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సోమవారం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం మాజీ మంత్రి మాట్లాడుతూ భోగ భాగ్యాలను అందించే భోగి పండుగ, కొత్త కాంతులను తెచ్చే సంక్రాంతి పండుగ, కనుమ పండుగలు అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు.తెలిపారు.రైతు ప్రభుత్వంగా చెప్పుకునే కాంగ్రెస్ అడుగడుగునా రైతులను దగా చేస్తున్నది అని మండిపడ్డారు. మాటలు కోటలు దాటుతున్నాయి కానీ ప్రభుత్వ చేతలు మాత్రం గడప దాటడం లేదు అని ఎద్దేవా చేశారు.మహబూబ్ నగర్ జిల్లాలో రైతు విజయోత్సవాలలో 2750 కోట్లు రుణమాఫీ కోసం ముఖ్యమంత్రి విడుదల చేశారు. రెండు నెలల కిందట రైతు రుణమాఫీ కోసం ఇచ్చిన చెక్కు ఇప్పటివరకు ఇంకా సంగారెడ్డి రైతులకు చేరలేదు అన్నారు.. ముఖ్యమంత్రి ఇచ్చిన చెక్కుకే దిక్కు లేకపోతే ఎలా అని ప్రశ్నించారు.నవంబర్ 30న ముఖ్యమంత్రి చెక్కిస్తే ఇప్పటివరకు రైతులకు రుణమాఫీ కాలేదు అన్నారు.. ఎన్నికల్లో డమ్మీ హామీలు ఇచ్చినట్టు ముఖ్యమంత్రి అయినంక కూడా డమ్మీ చెక్కులు ఇస్తున్నారా రేవంత్ రెడ్డి అన్నారు. రైతులను ప్రజలను మోసం చేయడమే మీ లక్ష్యం గా ఉందన్నారు.మీరు ఇచ్చిన చెక్కుకు ఈరోజు వరకు ఎందుకు రైతుల ఎకౌంట్లో డబ్బులు పడలేదు అని ప్రశ్నించారు.అందరికీ రుణమాఫీ అని కొందరికి మాత్రమే చేశారు. రెండు లక్షల పైన రుణమున్న రైతులు ముఖ్యమంత్రి చెప్పిన మాట ప్రకారం ఆ పైన ఉన్న అప్పును కట్టారు.ఇంకా వారికి రుణమాఫీ కాలేదు అన్నారు.. పంటల బీమా విషయంలో కూడా రైతులను దగా చేశారు అని పేర్కొన్నారు..కౌలు రైతులకు కూడా రైతు భరోసా ఇస్తామని మోసం చేశారు అని అన్నారు..ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట ఉపాధి హామీ కూలీలను కూడా దగా చేస్తున్నారు అన్నారు అడుగడుగునా రైతులను మోసం చేస్తూ రైతు వ్యతిరేక ప్రభుత్వమని వారు చెప్పకనే చెప్తున్నారు.ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వం అన్నారు. ఎన్నికల్లో రైతులకు అరిచేతిలో వైకుంఠం చూపించి ఎన్నికల తర్వాత మొండి చేయి చూపిస్తున్నాడు రేవంత్ రెడ్డి అన్నారు సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళుతున్న అన్నదమ్ములకు, అక్క చెల్లెలకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను.పోయినసారి ఎన్నికల ముందు మీరందరూ ఊర్లోకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించారు. మనమందరం వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చిన వాళ్ళం . మీరు గ్రామాల్లోకి వెళ్ళినప్పుడు రైతులకు రేవంత్ రెడ్డి చేస్తున్న మోసాన్ని గ్రహించండి అన్నారు రుణమాఫీ కానీ రైతుల బాధలు అడిగి తెలుసుకోండి, బోనస్ విషయంలో రైతులను ఎలా మోసం చేశారో అడగండి. రైతు భరోసా ఎగ్గొట్టిండు అన్న విషయాన్ని తెలుసుకోండి.రైతులతో మాట్లాడి చర్చించి ఈ వాస్తవాలను తెలుసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను అన్నారు..పండుగకు ఊరికి వెళుతున్నవారు గ్రామాల్లో చర్చ పెట్టాలని కోరుతున్నాను అన్నారు..రైతు భరోసా 15000 చేస్తామని చెప్పి మోసం. వ్యవసాయ కూలీలందరికీ 12 వేల రూపాయలు అని చెప్పి మోసం. అన్ని పంటలకు బోనస్ అని చెప్పి మోసం. పంటలకు బీమా అని చెప్పి మోసం. రైతు రుణమాఫీ అందరికీ చేస్తామని మోసం.రైతులందరం కలిస్తే ప్రభుత్వం మెడలు వంచి ఈ పథకాలన్నీ అమలు చేసుకోవచ్చు అన్నారు..ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో వ్యవసాయ కూలీలకు నెలకు రూ 1000 చొప్పున సంవత్సరానికి 12000 ఇస్తామని చెప్పారుఏమైంది అన్నారు.వ్యవసాయ కూలీలను గుర్తించేది ఎలా ప్రశ్నించారు.మన రాష్ట్రంలో 50 లక్షల ఉపాధి హామీ కార్డులు ఉన్నాయి. కోటి 2 లక్షల మంది వ్యవసాయ కూలీలు ఈ కార్డుల ద్వారా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్నారు అన్నారు రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఒక్క సెంటు భూమి ఉన్న మీరు కూలి కాదు అని చెబుతున్నది. ఉపాధి హామీ పథకంలో ఈ సంవత్సరం 20 రోజులు నువ్వు పని చేసి ఉంటేనే కూలిగా గుర్తిస్తారు అంట.అనారోగ్య సమస్యలతోనూ ఇతర సమస్యలతోనూ పనికి వెళ్ళని కూలీలను ఉపాధి హామీ కూలీలుగా గుర్తించరు అని ప్రభుత్వం చెప్తున్నది అని అన్నారు..రైతు భరోసా పథకం కింద ఒక పంటకు 6000 ఇస్తామన్నారు. ఐదుగుంటలు ఉన్న రైతుకు సంవత్సరానికి 1500 మాత్రమే వస్తాయి. ఐదు గుంటలు ఉన్న రైతుకు వ్యవసాయ కూలీ కింద 12000 ఇవ్వం అంటున్నాడు సీఎం.ముఖ్యంగా దళితులు గిరిజనులు.. తాతకు ఎకరం భూమి ఉంటే పిల్లలు పంచుకుంటే అది ఐదు గుంటలు వస్తాయి. 5 గుంటలో పంట పండింది లేదు, వారు బతికింది లేదు. 5 గుంటలు ఉన్నందుకు 12 వేల రూపాయలు ఇవ్వము అని అంటున్నారు. రైతు భరోసా కింద మీరు ఇస్తున్నది 1500 అయితే ఎగ్గొట్టేది 12 వేల రూపాయలు. 10 గుంటలు ఉన్న రైతు విషయంలో ఇదే రైతు భరోసా కింద వచ్చేది 3000, నష్టపోయేది 12,000. 30 గుంటల భూమి ఉన్న రైతుకు రైతు భరోసా కింద వచ్చేది 9000 నష్టపోయేది 12000. రాష్ట్రంలో ఎకరం లోపు భూమి ఉన్న రైతులు 24 లక్షల 57,000 మంది ఉన్నారు అన్నారు.. ఇందులో ఎక్కువ శాతం దళితులు, గిరిజనులు,బీసీలు మాత్రమే ఉన్నారు. దళిత గిరిజన బీసీ రైతుల కడుపు కొట్టడమేనా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అని మండిపడ్డారు.కోటిమంది వ్యవసాయ కూలీలు ఉన్నారు. కూలీల కడుపు కొట్టేందుకు మీకు చేతులు ఎలా వచ్చాయి అన్నారు.కోటి మంది వ్యవసాయ కూలీలు ఉంటే పది లక్షల మందికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తామంటున్నారు.90 శాతం ఎగ్గొడుతున్నారు. రకరకాల కారణాలతో కోతలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. మెడ మీద తలకాయ ఉన్నవాళ్లు చేసే పనా ఇది అన్నారు.పొద్దున లేస్తే మట్టిపనికి వెళ్లే 90 లక్షల మంది రైతు కూలీలకు పథకం ఎగ్గొట్టడం దుర్మార్గం.పథకం అమలు చేసే సత్తా లేనప్పుడు తప్పు చేశామని ఒప్పుకోవాలి. చివరికి వ్యవసాయ కూలీలను కూడా మోసం చేశారు. కష్టపడి చెమటోడ్చి బతికే వ్యవసాయ కూలీలను మోసం చేయడం దుర్మార్గం. రైతు కూలీలందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. గ్రామ సభల్లో రైతుకూలీలు ప్రభుత్వంపై తిరగబడతారు అని హెచ్చరిస్తున్నాం అని తెలిపారు..ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గోబెల్స్ ను మించిపోతున్నారు.. అప్పుల విషయంలో అబద్ధాలు మాట్లాడారు అన్నారు.. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పు కేవలం నాలుగు లక్షల 17వేల కోట్లు మాత్రమే. ఆదివారం నాగర్ కర్నూల్ లో భట్టి విక్రమార్క మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క ప్రాజెక్టు నిర్మాణం కాలేదు అని, ఒక ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వలేదు అని అబద్ధాలు మాట్లాడాడు అన్నారు.. నాగర్ కర్నూల్, మహబూబ్ నగర్ జిల్లాలో 4000 కోట్లు ఖర్చుపెట్టి ఆరు లక్షల 50 వేల ఎకరాలకు నీళ్లు అందించాం అది మీకు తెలియదా అన్నారు..ఒక ఎకరానికి నీళ్లు ఇవ్వలేదు అని అంటే ఆరున్నర లక్షల ఎకరాలు నీళ్లు అందుతున్న రైతులు ఏమనుకోవాలి భట్టి అన్నారు.మీ హయాంలో పడావు బడ్డ భూములకు నీళ్లు ఇచ్చాం. తుమ్మిళ్ల లిఫ్ట్ పెట్టి 40,000 ఎకరాలకు నీళ్లు ఇచ్చాం.చెక్ డ్యాములు, చెరువులు బాగు చేసి నెట్టెంపాడు,బీమా కోయిల్ సాగర్ ప్రాజెక్టులు పూర్తిచేసి ఆరున్నర లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం.మీ విశ్వసనీయత మీరే తగ్గించుకున్న వారు అవుతారు భట్టి . ప్రజల్లో గౌరవం కోల్పోతారు అన్నారు బహిరంగ చర్చకు సిద్ధం. ఎక్కడికి రమ్మంటారో చెప్పండి. మధిరకు రమ్మంటారా,సెక్రటేరియట్ కి రమ్మంటారా మీ ప్రగతి భవన్ కి రమ్మంటారా ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు, ఒక ఎకరాకు నీళ్లు ఇవ్వలేదన్నారు కదా లెక్కలతో సహా నేను వస్తా మీరు సిద్ధమ అని సవాల్ విసిరారు.ఈ కార్యక్రమం లో సంగారెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే లు చింత ప్రభాకర్ కొనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు యంత్రాంగం అప్రమత్తం..!!

సిద్దిపేట, జనవరి 14 ( పెన్ గన్ న్యూస్ ) : కొండ పోచమ్మ జలాశయంలో ఐదుగురు యువకులు ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృత్యువాత పడిన సంఘటన నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది.జిల్లా పరిధిలోని కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్, రంగనాయక సాగర్, అంతగిరి ప్రాజెక్టు, కోమటి చెరువు, పాండవుల చెరువు, ఎల్లమ్మ చెరువు, ఇతర పెద్ద చెరువుల వద్ద హెచ్చరిక ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా పండుగ దినాలు సెలవు రోజుల్లో జిల్లా పరిధిలోని ప్రాజెక్టుల వద్ద, పెద్ద చెరువుల వద్ద, పెట్రోలింగ్ బ్లూ కోల్ట్స్ సిబ్బందితో బందోబస్తు నిర్వహణకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ డా. అనురాధ మాట్లాడుతూ ప్రాజెక్టుల సందర్శనకు వచ్చేవారు ఎట్టి పరిస్థితుల్లో కూడా ప్రాజెక్టు లోపలికి వెళ్లవద్దని సూచించారు. ప్రాజెక్టులు, చెరువులు, వాగులు, వంకలు నీళ్లతో నిండి ఉన్నందున పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలన్నారు. ప్రాజెక్టుల వద్దకు వెళ్లి లోతు తెలియకుండా ఫోటోల కోసం, సెల్ఫీల కోసం వెళ్లి ప్రాణాలు పోగొట్టుకోవద్దని పోలీసు కమిషనర్ హెచ్చరించారు.....




# విద్యార్థి అదృశ్యం




పటాన్ చెరు,జనవరి 14 ( పెన్ గన్ న్యూస్ ) : విద్యార్థి అదృశ్యం అయిన సంఘటన చోటుచేసుకుంది కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం జుట్టు సాయి వరుణ్ తండ్రి నర్సయ్య ,వయసు: 15 సంవత్సరాలు,వృత్తి: తొమ్మిదవ తరగతి ,కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విజేత కాలనీ, ముత్తంగి ఆదివారం నాడు ఉదయం 8:30 సమయంలో ఇంటిలో ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి బయటకు వెళ్లిపోయినాడు తిరిగి రాకపోవడంతో అతన్ని గురించి చుట్టుపక్కల ఏరియాలో మరియు అతని బంధువుల దగ్గర,తన స్నేహితుల దగ్గర వెతికి చూడగా జాడ తెలియలేదు. ఇంటి నుంచి వెళ్లేటప్పుడు తెలుపు రంగు షర్టు మరియు బ్లూ కలర్ జీన్స్ ధరించి ఉన్నాడు. ఎత్తు 5.2 కలదు,తెలుపు రంగులో ఉంటాడు అని తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే శివరావ్ షేట్కార్ ఆశయాలను కొనసాగిస్తాం

**- ఎంపీ షేట్కర్ ,ఎమ్మెల్యే సంజీవరెడ్డి**



నారాయణఖేడ్,జనవరి 14 ( పెన్ గన్ న్యూస్ ) : నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు శివరావు షేట్కర్ ఆశయాలను కొనసాగిస్తామని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షేట్కర్, నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే శివరావు షేట్కర్ వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే వర్ధంతి సందర్భంగా వారి సమాధి ఏర్పాటు చేసిన సర్వధర్మ సమ్మేళనం సభ కార్యక్రమం లో ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్, ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ నారాయణఖేడ్ సర్వముఖాభివృద్ధికి స్వర్గీయ మాజీ ఎమ్మెల్యేలు అప్పారా వుషేట్కార్, శివరావుషేట్కార్, కిష్టారెడ్డి కృషి చేశారని.. వారి అడుగుజాడల్లో నడుస్తూ కాం గ్రెస్ కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంమని, శివరావుషేట్కార్ దేశ స్వాతంత్ర్యం, నిజాం నిరంకుశ పాలనకు వ్యతి రేకంగా పోరాడినట్లు గుర్తు చేశారు.ఈ కార్యక్రమం లో అఖిల భారత సాధుసంతుల రాష్ట్ర ప్రతినిధి సంగ్రాం మహారాజ్, కర్ణాటకలోని బాల్కి హీరేమఠం పీఠాధిపతి మహాలింగ పట్ట దేవరు,ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్,సంగీత జిత్తు షేట్కార్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్,టీపీసీసీ సభ్యులు కే శ్రీనివాస్, శంకరయ్యస్వామి, డీసీసీ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి,యువనేత సాగర్ షేట్కార్, శివరావు షేట్కార్,ఆనంద్ స్వరూప్ షేట్కార్, అప్పారావు షేట్కార్, జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుమీద కడుపు నొప్పితో కొట్టుమిట్టాడుతున్న వ్యక్తిపై మానవత్వం చూపిన కత్తుల భాస్కర్ రెడ్డి



చేర్యాల,జనవరి 14 ( పెన్ గన్ న్యూస్ ) : సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పోలోజు వెంకటేష్(28) పోతిరెడ్డిపల్లి బస్టాండ్ వద్ద తీవ్రమైన కడుపు నొప్పితో నేల మీద పడి కొట్టుమిట్టాడుతుందగా,అక్కడే ఉన్న కత్తుల భాస్కర్ రెడ్డి ఆ వ్యక్తిని గమనించి విషయం తెలుసుకొని మానవత్వంతో 108 కు ఫోన్ చేసి అంబులెన్స్ లో తీసుకొని వెళ్లి గవర్నమెంట్ హాస్పిటల్లో చేర్చి మెడికల్ ఆఫీసర్ తో మాట్లాడి హుటాహుటిన వైద్యం అందించి మానవత్వాన్ని చాటుకున్నాడు.

## డా.కూన వేణు కు ప్రతిష్టాత్మకమైన గౌరవ పురస్కార్

**- ప్రతిష్టాత్మకంగా సన్మానించి అభినందించిన మైసూర్ మహారాజ్**



సంగారెడ్డి,జనవరి 14 ( పెన్ గన్ న్యూస్ ) : మైసూర్ మహారాజు పిలుపుమేరకు స్వామి వివేకానంద జయంతి కార్యక్రమానికి డా.కూన వేణుగోపాలకృష్ణకు ఆహ్వానం మైసూర్ మహారాజ్ హెచ్.ఈ. శ్రీ యాదువీర్ కృష్ణ దత్తు చమరాజా వడ్డీఆర్, మైసూర్లో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి కార్యక్రమానికి జాతీయ యువజన వారోత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రానికి కి చెందిన ప్రముఖ వక్త, సామాజిక ఉద్యమ నాయకుడు తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల అధ్యక్షులు డా.కూన వేణుగోపాలకృష్ణకు ఆహ్వానం అందగా డా.కూన వేణుగోపాలకృష్ణ ఆహ్వానాన్ని స్వాగతించి మైసూర్ కి వెళ్లడం జరిగింది.మైసూర్ లో నిర్వహిస్తున్న భరత జాతి ముద్దుబిడ్డ స్వామి వివేకానంద జయంతి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి యువజన సంఘాల స్ఫూర్తిని గుర్తించి మైసూర్ మహారాజు నిర్వహిస్తున్న స్వామి వివేకానంద జయంతి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సామాజిక ఉద్యమ కెరటం, ప్రముఖ వక్త, యువజన సంఘాలకు స్ఫూర్తి, నా సేవలను అభినందిస్తూ డా. కూన వేణుగోపాలకృష్ణ అను నాకు మైసూర్ మహారాజు నుండి ఆహ్వానం పలకడంతో వారి ఆహ్వానం మేరకు మైసూరులో నిర్వహిస్తున్న స్వామి వివేకానంద జయంతి కార్యక్రమానికి హాజరై యుగపురుషుడు భరతమాత ముద్దుబిడ్డ స్వామి వివేకానంద సేవలను స్వామి వివేకానంద జయంతి వేడుకలవేదికపై సమావేశంలో అబ్బురపరిచే విధంగా ప్రతిష్టాత్మకమైనటువంటి ప్రసంగాన్ని అందించి తెలంగాణ తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సత్తాను మైసూర్ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కీర్తిని ప్రదర్శించి తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితికి గొప్ప గుర్తింపు తీసుకురావడం కోసం అట్టహాసంగా ప్రతిష్టాత్మకమైన గుర్తింపుకు శ్రీకారం చుట్టి, తెలంగాణ రాష్ట్రం నుండి మైసూర్ మహారాజు ప్రత్యేక గౌరవాన్ని అందించి వేదికపై ప్రతిష్టాత్మకమైనటువంటి స్వామి వివేకానంద పట్టిమ పురస్కార జ్ఞాపికను నాకు అందించినందుకు తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులుగా నాకు ఎంతో సంతోషంగా ఉందని డా. కూన వేణుగోపాల కృష్ణ పత్రికా సమావేశంలో తెలియజేస్తూ, నా విన్నంటూ ఉంటూ సమాజ శ్రేయస్సుకోసం తలపెట్టే సామాజిక కార్యక్రమాలకు పురుడు పోయడానికి సంకల్ప బలాన్ని అందించిన నా భార్య నా కుటుంబ సభ్యులు మరియు తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల రథసారథిలకు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేస్తున్నాను అన్నారు.

## ఘనంగా భవానీ మాత యజ్ఞం కార్యక్రమం



జహీరాబాద్,జనవరి 14 ( పెన్ గన్ న్యూస్ ) : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక పరిధిలో గల హొూతి కె గ్రామ శివారు నందుగల సత్వార్ గుండేరావు జామ తోటలో వెలసిన భవానీ మాత మరియు మహేశ్వరి మాత మందిరమునందు ప్రతి సంవత్సరానుసారము ఈ సంవత్సరము కూడా శ్రీ క్రోదినామ సంవత్సర పుష్య మాసము శుద్ధ పౌర్ణమి అయిన సోమవారం నాడు ప్రజల యొక్క బాధ నివారణార్థము లోక కళ్యాణము గూర్చి కుడంబల్ ఆయిచే సంకల్పించిన భవానీ మాత యజ్ఞం వేణు భట్ మహారాజు ఆధ్వర్యంలో జగదాంబ శ్రీమత్ పూజారి దంపతులచే భక్తుల సమక్షంలో ఘనంగా భవాని మాత యజ్ఞము నిర్వహించబడినది . కార్యక్రమంలో శ్రీ శివాజీ జాదవ్ పద్మశాలి సంఘం అధ్యక్షులు , గడ్డంజనార్ధన్, నరసింహారెడ్డి ,తాండూర్ హరి ,సగ్గం శ్రీనివాస్ ,విట్టల్ ,బెజిగం లక్ష్మణ్,సత్యనారాయణ ,నిజాంపేట్ రమేష్ గుప్తా ,బాబు ,సంతోష్ ,శ్రీనివాసరావు, రవి, మాణిక్ రావు, శ్రీనివాస్ గుప్తా, మెదక్ సుధాకర్, బిజెపి నాయకులు అశోక్ బెలిగేరి ,కర్ణాటక, మహారాష్ట్ర మరియు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతముల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భవానీ మాత యజ్ఞంను విజయవంతం చేసినారు.

# మోతీమాతను దర్శించుకున్న మాజీ మంత్రి హరీశ్ రావు,ఎమ్మెల్యే మాణిక్ రావు



జహీరాబాద్,జనవరి 14 ( పెన్ గన్ న్యూస్ ) : జహీరాబాద్ నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలం ఉప్పరిపల్లి తండాలోని మోతీమాత ఆలయాన్ని సోమవారం మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు,జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు కలిసి దర్శించుకున్నారు.మోతీమాత జాతర ఉత్సవాల్లో భాగంగా హరీశ్ రావు సంప్రదాయ పద్ధతిలో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు ఇద్దరికీ ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ...జాతర ఉత్సవాలు ప్రజల ఐక్యతకు ప్రతీక ఇవి సంప్రదాయాల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయి అని అన్నారు. ఎమ్మెల్యే మాణిక్ రావు కూడా అమ్మవారికి పూజలు నిర్వహించి, ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు బిఆర్ఎస్ పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శాసనసభ్యులు చింతా ప్రభాకర్,డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు జైపాల్ రెడ్డి మాజి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం మాజి మార్కెట్ చైర్మన్ లు గుండప్ప ,రామకృష్ణ రెడ్డి ,మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్,మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి ,జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ,ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం , కొహిర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు ,పాక్స్ చైర్మన్ మచ్చెందర్, ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు బండి మోహన్,మాజి కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్,సీనియర్ నాయకులు నామ రవికిరణ్,మాజి మున్సిపల్ కౌన్సిలర్ అబ్దుల్లా,మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్,మోహిఉద్దిన్, సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు సురేష్, రవికిరణ్ ,జగన్, సంజయ్ ఫవార్ నియోజకవర్గ ఎస్సీ,ఎస్టీ ,బీసీ అధ్యక్షులు ,అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మత్స్యకారుల సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది

**- వారి అభ్యున్నతికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా - నీలం మధు ముదిరాజ్**



పటాన్‌చేరు,జనవరి 14 ( పెన్ గన్ న్యూస్ ) : మత్స్యకారుల సంక్షేమానికి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.సోమవారం ఇస్నాపూర్ మత్స్యకారులతో భేటీ సందర్భంగా వారు గత కొన్ని సంవత్సరాలుగా మత్స్యశాఖలో సభ్యత్వం మరియు కాలుష్యం వలన జీవనోపాధి సమస్యపై నీలం మధుతో చర్చించారు, ఈ విషయంపై నీలం స్పందిస్తూ కొంత కాలం ముందే ఈ సమస్యపై తాను డీఫ్ఓ,పీసీబీ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అని అధికారులు పరిష్కార చర్యల దిశగా అడుగులేస్తున్నారని మరియు ఇస్నాపూర్ గ్రామంలో నూతన సంఘం ఏర్పాటుకు సహకరించడం జరిగింది అని గుర్తుచేశారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ పాశమైలారం పారిశ్రామిక వాడలో వెలువడుతున్న కాలుష్యం కారణంగా ఇస్నాపూర్,చిట్కుల్ ప్రాంతంలో చెరువులు విషపూరితంగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమల నుంచి వస్తున్న వ్యర్థ జలాలు చెరువులో కలవడం వల్ల ఇప్పటికే ఈ ప్రాంతంలో చాలా చెరువులలో చేపల పెంపకం చేయలేకపోతున్నారు అని మరియు కొన్ని చెరువులలో చేప పిల్లలు మృత్యువాత పడుతున్నాయన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని, సంబంధిత మంత్రి కొండా సురేఖ కు లేఖ ఇద్దామని తెలిపారు. ఏ ఏ పరిశ్రమల ద్వారా చెరువులకు నష్టం జరుగుతుందన్న విషయాన్ని నిగ్గు తేల్చేందుకుగాను పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు ఆదేశాలు జారీ చేయాలని మంత్రికి సంక్రాంతి తర్వాత విన్నవిద్దామన్నారు. దానికి తోడు కొన్ని చెరువుల్లో కాలుష్యం వల్ల చేపల పెంపకనికి అనువుగా లేకపోవడంతో ఇక్కడ మత్స్యకార సభ్యులకు సొసైటీలో సభ్యత్వం కల్పించే విషయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆయన తెలిపారు. దీంతో ఇక్కడ మత్స్యకారులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన పథకాలలో అర్హత సాధించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాశమైలారం పారిశ్రామికవాడలో నెలకొన్న ఈ పరిస్థితుల నేపథ్యంలో ఇక్కడి మత్స్యకారులను ప్రత్యేకంగా గుర్తించి జిల్లా మత్స్యకార సహకార సంఘంలో సభ్యులుగా చేర్చుకోవాలని గతంలోనే తీర్మానించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని నాయకుల సహకారంతో ఈ విషయంలో ఇప్పటికే ముందడుగు వేసామని వివరించారు. త్వరలో చెరువుల కాలుష్యానికి సంబంధించి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సహకారంతో పూర్తి సర్వే నిర్వహించి విష జలాలను విడుదల చేస్తూ చెరువుల కాలుష్యం, జీవనోపాధి లేకపోవడానికి మరియు చేపల మృతికి కారణమవుతున్న పరిశ్రమలను గుర్తించి వాటి ద్వారా మత్స్యకారులకు ప్రతి సంవత్సరం నష్టపరిహారాన్ని అందించే విధంగా పీసీబీ సిఫార్సుకు కృషి చేస్తామన్నారు. చేపల పెంపకానికి అనువు కానీ చెరువుల ప్రాంతాలలోని మత్స్యకారులను ప్రత్యేకంగా గుర్తించి ప్రభుత్వం నుంచి రావలసిన అన్ని పథకాలకు వారిని అర్హులు చేసే విధంగా నిర్ణయం తీసుకునేలా ప్రభుత్వాన్ని ఒప్పిస్తామన్నారు. అందరి సహకారంతో నియోజకవర్గంలో మత్స్యకారుల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నీలం మధు స్పష్టం చేశారు. మత్స్యకారుల సభ్యత్వ,జీవనోపాధి విషయంలో సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామని గ్రామస్థులు ఈ సందర్భంగా తెలియచేశారు,ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షులు మన్నే రాఘవేందర్,పెంటయ్య,నర్సింలు,వెంకటేశ్,గోపాల్,రవి,మల్లేష్,మనోహర్,శ్రీనివాస్,మల్లేశం, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మరిగమ్మ మోతిమాత జాతర మహోత్సవం లో పాల్గొన్న ఎంపీ మాజీ మంత్రి

జహీరాబాద్,జనవరి 14 ( పెన్ గన్ న్యూస్ ) : మొగుడంపల్లి, జహిరాబాద్ నియోజకవర్గం లోని మొగుడంపల్లి మండలం లో శ్రీ మరిగమ్మ మోతిమాత జాతర మహోత్సవం లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయం వరకు డబుల్ లైన్ రోడ్డు నిర్మాణానికి కృషి చెస్తాం అని అన్నారు, ఆలయ పరిసరాల్లో హైమాస్ట్ లైట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు ,ఆలయ కమిటీ నిర్వాహకులు వారిని శాలువా,పులమాలతో ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో మండల అధ్యక్షులు మక్సుద్ హన్మంతరావు పటేల్, రామలింగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింహులు,మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి,,యుత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్ ఐన్టియుసిఏఫ్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్,బ్లాక్ ప్రెసిడెంట్ హర్షద్ అలీ ఎఎంసి డైరెక్టర్లు కిషన్ రాథోడ్ వంశీ రాజ్ , మాజీ జడ్పీటిసి కిషాన్ పవార్ కాంగ్రెస్ నాయకులు చందర్ నాయక్ , శంకర్ నాయక్,ప్రేమ్ , వినోద్ తదితరులు పాల్గొన్నారు.

